సంచిక :1 జనవరి 2024

# నిలువు రాళ్లు

## విద్యా ప్రగతి, స్ఫూర్తిదాయక కథనాల సమాహారం



శ్రీ కర్పూరి ఠాకూర్
భారతరత్న అవార్డు గ్రహీత



శ్రీ దాసరి కొండప్ప
పద్మశ్రీ అవార్డు గ్రహీత



## జిల్లా విద్యాశాఖ - నారాయణపేట

# చిత్ర మాలిక



















సంచిక : 1

జనవరి 2024

# నిలువు రాళ్లు

## విద్యా ప్రగతి, స్ఫూర్తిదాయక కథనాల సమాహారం



**శ్రీ కర్పూరి ఠాకూర్**
భారతరత్న అవార్డు గ్రహీత



**శ్రీ దాసరి కొండప్ప**
పద్మశ్రీ అవార్డు గ్రహీత

**నారాయణపేట జిల్లా విద్యాభివృద్ధికి సహకరిస్తూ**

**వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న గౌరవ జిల్లా ప్రజాప్రతినిధులు,**

**అధికారులందరికీ**

**మా హృదయపూర్వక కృతజ్ఞతలు**

**- జిల్లా విద్యాశాఖాధికారి, నారాయణపేట**



## జిల్లా విద్యాశాఖ - నారాయణపేట





# విద్యా విజయాలు అందరికి చేరాలని...

విజ్ఞానము, సృజనాత్మకత అనేవి ఏ ఒక్కరి సొత్తు కాదు. అవి అందరిలో ఉంటాయి. వ్యక్తి, వ్యక్తికి ప్రత్యేకంగా ఉంటాయి. బోధనా వృత్తిలో కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఒకే విధమైన బోధనాభ్యాసన ప్రక్రియను నిర్వహించడం జరగదు. బోధనాభ్యాసన విధానంలో ఉపయోగించే వనరుల విషయంలో కూడా భిన్నత్వం ఉంటుంది. ఈ వైవిధ్యమే గుణాత్మక ఫలితాలను అందించడం జరుగుతుంది. ఇందుకొరకు ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిగా ఉండడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి.

**బై లెర్నింగ్ యు విల్ టీచ్ బై టీచింగ్ యు విల్ లెర్న్.**

(by learning you will teach by teaching you will learn)

మన జిల్లాలో కొంతమంది ఉపాధ్యాయులు తమ ప్రతిభ, సృజనాత్మక ఆలోచనలతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు, అందుకు వారు ఎంచుకున్న విధానాలు చాలా మంచి ఫలితాలను అందించాయి. ఆ ఫలితాలు ఆ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయని పాఠశాలల పరిశీలన సందర్భంలో దృష్టికి రావడం జరిగింది. అలాంటి ఉత్తమ పద్ధతులను, సృజనాత్మక ఆలోచనలను, ఒక మాస పత్రిక రూపంలో జిల్లాలోని అందరు ఉపాధ్యాయులకు చేరిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనే సదుద్దేశంతో ఈ పత్రికను రూపొందించడం జరిగింది.

కావున ఉపాధ్యాయులందరూ పత్రిక ఉద్దేశాన్ని అర్థం చేసుకొని, సృజనాత్మక అంశాలను అవగాహన చేసుకుని, పాఠశాల మరియు తరగతి గదుల్లో అమలుచేసి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతారని ఆశిస్తూన్నాను. ఈ విద్యా సంబంధిత బాలల మాస పత్రిక రూపకల్పనలో పాల్గొన్న వారిని అభినందిస్తున్నాను. దీనిని ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఉపయోగకరంగా ఉండేటట్లుగా కొనసాగిస్తారని భావిస్తున్నాను. మీరు అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతులను రాబోయే సంచికలో జిల్లాలోని అందరు ఉపాధ్యాయులతో పంచుకుంటారని కోరుకుంటూ...

మీ జిల్లా కలెక్టర్

**శ్రీ కోయ శ్రీహర్ష**

నారాయణపేట జిల్లా



# వినూత్న కార్యక్రమాల సమాహారం...

విద్యార్థుల జీవితంలో పాఠశాల విద్య ఎంతో కీలకమైనది. ఈ దశలో నేర్చుకున్న విద్య వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాంటి పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయుల చేతిలో ఉంది. మన జిల్లా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎన్నో ప్రయత్నాలు చేయడం జరుగుతున్నది. దాంట్లో భాగంగా మన జిల్లాలో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష గారి ప్రత్యేకత చొరవతో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది.

పిల్లల సమగ్ర అభివృద్ధి కి పునాది భాష, గణిత సామర్థ్యాలు కాబట్టి నారాయణపేట జిల్లాలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో 45 రోజులపాటు విద్యార్థులకు వర్కుబుక్ ల ద్వారా సామర్థ్యాలను పెంపొందించుకున్నాం. అనంతరం ఎఫ్. ఎల్. ఎన్ 2.0 అమలు, ఆంగ్లంలో జాలి ఫోనిక్స్ ద్వారా విద్యార్థులలో చదవడం ,రాయడం నైపుణ్యాలు, గ్రంథాలయ పీరియడ్ అమలు ద్వారా విద్యార్థులలో ధారాళంగా చదవడం అవగాహన చేసుకోవడం వంటి అంశాలలో అభివృద్ధికి ప్రయత్నిస్తున్నాం.

ఈ కార్యక్రమాల అమలులో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలను అధిగమించి సులభమైన పద్ధతిలో బోధన జరుపుటకు కావలసిన సహాయాన్ని అందించుటకు జిల్లా విద్యాశాఖ అకాడమిక్ విభాగం మెంటరింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొని వచ్చింది..

జిల్లాలోని పాఠశాలల్లో అమలవుతున్న వెలుగు అభ్యాసమిత్ర, జాలి ఫోనిక్స్ ,ఎఫ్ .ఎల్ .ఎన్ 2.0 అమలు తీరు పరిశీలనలో భాగంగా మెంటరింగ్ టీం సభ్యులు పాఠశాలలను సందర్శించినప్పుడు వారికి అద్భుతమైన, అబ్బురపరిచే కొన్ని అంశాలు అకాడమిక్ పరంగా, సృజనాత్మక ఆలోచనలపరంగా దృష్టికి వచ్చాయి. తల్లిదండ్రుల సమావేశాలు, బోధనా పద్ధతులు, టి.ఎల్.యం తయారి విధానాలు సమాజ భాగస్వామ్యం ,దాతల సహకారం వంటి విభిన్న అంశాలు అందులో ఉన్నాయి .ఆయా అంశాలు స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అని భావించి జిల్లా అకాడమిక్ విభాగం ఈ విషయాలను జిల్లాలోని అందరూ ఉపాధ్యాయులకు ప్రేరణ కలిగించి మంచి ఫలితాలను పొందుటకు ఉపయోగపడతాయని ఆలోచనలతో ఈ మాస పత్రిక రూపకల్పన చేయడం జరిగింది.

ఈ ప్రారంభ సంచికలో అందుబాటులో ఉన్న ఉత్తమమైన అంశాలను మీ ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేశాం. రాబోయే నెలల్లో మన జిల్లాలోని ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు, టిఎల్ఎం తయారీ విధానాలు, సమాజ భాగస్వామ్యం వంటి అంశాలలో మీరు సాధించిన విజయాలను వెలుగులోకి తెచ్చి ,ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు, వారి సర్వతోముఖాభివృద్ధికి మనమందరం కలిసి పని చేద్దామని ఆశిస్తూ....

**మహమ్మద్ అబ్దుల్ ఘని**

జిల్లా విద్యాధికారి

నారాయణపేట జిల్లా

## సంపాదకీయం



నేటి బాలలే రేపటి పౌరులు, వారే దేశ సంపద. వారిని కాపాడు కోవడం, మెరుగైన అభ్యసన కల్పించడం మనందరి బాధ్యత. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటిసారిగా మన జిల్లా విద్యాశాఖ నుండి “ నిలువురాళ్లు” పేరుతో వెలువడుతున్న మొట్టమొదటి విద్యాప్రగతి సంచిక జిల్లాలో పాఠశాల అభివృద్ధి, బాల బాలికల మానసిక వికాసం కోసం పాఠశాలల్లో జరుగుతున్న ప్రయత్నాలు, సులభతరం బోధన కోసం డి.ఆర్.పి ల సహకారంతో వెలువడుతున్న మొదటి ప్రయత్నం. ఈ మాసపత్రిక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో, జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలు , జిల్లాలో ఉన్న ఉత్తమ ప్రగతి బాటలో పయాణిస్తున్న పాఠశాలలు, సరదా సబ్జెక్టులు, చిత్రమాలిక, నేను గేయగలను, నీతి కథలు, పజిల్స్, స్ఫూర్తి ప్రధాతలు ,పర్యాటకం లాంటి పలు అంశాలలో నూతనత్వం జోడిస్తూ రూపొందించడం జరిగింది.

పై సృజనాత్మక, స్ఫూర్తిదాయక అంశాలతో రూపొందించబడిన ఈ మాస పత్రికను ప్రతీ పాఠశాలలో అందరూ ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటారని, అదేవిధంగా అన్ని తరగతుల్లో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయుటకు విద్యార్థుల రచనలను, బొమ్మలను, ఉపాధ్యాయుల రచనలను, మీ పాఠశాల అనుభవాలను, మీరు తయారు చేసిన TLM, కృత్యాలను, కథలను, సైన్స్ ప్రయోగాలను పిల్లల అనుభవాలను QR కోడ్ స్కాన్ చేసి పంపగలరు. మీ రచనలు మాకు ప్రతి నెల 10వ తేదీ లోపు పంపవలెను. మీరు పంపే రచనలపై సంపాదకులదే తుది నిర్ణయం. జిల్లాలో పలు పాఠశాలలో పిల్లలు రాసినవి, పిల్లలు మెచ్చినవి మనసారా చదవండి, పఠన నైపుణ్యం పెంచుకోండి. మీ ఆనందాన్ని నలుగురితో పంచుకోండి. పెద్దలకు నమస్సులు. పిల్లలకు మా ఆశీస్సులు..

కె.విద్యాసాగర్
ఏ.ఎం.ఓ, నారాయణపేట జిల్లా

## లోపలి పేజీలలో...


| | |
|---|---|
| 1. జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలు | 9-11 |
| 2. ముఖ్యమైన దినోత్సవాలు | 12 |
| 3. నీతికథ | 12 |
| 4. స్థానిక ఉత్సవాలు | 13 |
| 5. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలు | 14-15 |
| 6. బెస్ట్ ప్రాక్టీసెస్ | 16-23 |
| 7. టెక్నాలజీ | 24 |
| 8. సరదాగా నేర్చుకుందాం | 25 |
| 9. క్విజ్ | 26 |
| 10. విద్యార్థుల రచనలు | 27 |
| 11. ఉపాధ్యాయుల రచనలు | 28 |
| 12. మీకు తెలుసా | 29 |
| 13. బోధనోపకరణాలు | 30-31 |
| 14. భారతరత్న కర్పూరి ఠాకూర్, పద్మశ్రీ దాసరి కొండప్ప గురించి | 32 |
| 14. పదవ తరగతి వారికోసం ప్రత్యేకంగా | 33-34 |
| 15. విద్యార్థుల సృజనాత్మక కృత్యాలు | 35 |

## విషయ నిపుణులు - రూపొందించిన వారు

- **యస్. వీరుమల్లేష్** మం.ప.ప్రా.పాఠశాల, నాచారం మం. కోస్గి
- **రాజు నాయక్** మం.ప.ప్రా.పాఠశాల, (బాలికల) మద్దూర్
- **ఎ.భాస్కర్ రెడ్డి** మం.ప.ప్రా.పాఠశాల, శాసన్‌పల్లి, మం.నారాయణపేట
- **అపర్ణ** ప్ర.ప్రా.పాఠశాల, శివాజినగర్, నారాయణపేట.
- **రషీద్** ప్ర.ప్రా.పాఠశాల, (బాలికల), ఉరూ. మీ. నారాయణపేట.
- **లక్ష్మణ్** మం.ప.ప్రా.పాఠశాల, నర్వ.
- **యం.శ్రీనివాసులు** మం.ప.ప్రా.పాఠశాల, సంతబజార్, ధన్వాడ
- **పి.నరేందర్** మం.ప.ప్రా.పాఠశాల, పెగడబండ, మం. మాగనూరు.
- **కె.శ్రీకాంత్** మం.ప.ప్రా.పాఠశాల, జీర్ణహళ్ళీ, మం. ఉట్కూర్.
- **పి.రాఘవేంద్ర** మం.ప.ప్రా.పాఠశాల, ఖాన్‌దొడ్డి, మం. కృష్ణా
- **జానకిరాములు** మం.ప.ప్రా.పాఠశాల, దామరగిద్ద తాండ, మం. దామరగిద్ద

## డిజైనింగ్ & సహకారం

- **బాల మురళి**
  మం.ప.ప్రా.పాఠశాల, వల్లంపల్లి, మం. ఉట్కూర్
- **అబ్దుల్ రహీమ్**
  మం.ప.ప్రా.పాఠశాల, జక్లేర్, మం. మక్తల్.

## ఎడిటింగ్ & సమన్వయం

**కె. విద్యా సాగర్** క్వాలిటీ కో-ఆర్డినేటర్

## సలహాదారులు

**యస్. రమేష్,** ప్రభుత్వ పరీక్షల విభాగాధిపతి

**సి. రాజేంద్ర కుమార్,** కమ్యూనిటి మోబిలైజేషన్ & ఐ ఈ కో-ఆర్డినేటర్

**పద్మ నళిని,** జెండర్ & ఈక్విటీ కో-ఆర్డినేటర్

**నాగార్జున్ రెడ్డి,** ప్లానింగ్ & ఎమ్ ఐ ఎస్ కో-ఆర్డినేటర్

**శ్రీనివాస్,** అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్

**ఈడి మధుసూదన్ రెడ్డి**, ఎస్ ఏ, జెడ్‌పిహెచ్‌ఎస్ బాహార్‌పేట, కోసి

## ప్రధాన సలహాదారులు

**మహమ్మద్ అబ్దుల్ ఘని**

జిల్లా విద్యాశాఖాధికారి, నారాయణపేట

# జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాలు

**వేసవి వినోదం (ఆడుతూ, పాడుతూ నేర్చుకుందాం)**

వేసవికాల సెలవుల సద్వినియోగమే లక్ష్యంగా, గ్రామస్థాయిలో ఉండే బడి ఈడు పిల్లలను వారి ఇష్టమైన ఆటపాటల్లో నిమగ్నం చేసి, వారిలో అంతర్గతంగా ఆసక్తి ఉన్న సామర్థ్యాలకు పదును పెట్టేలా గౌరవ శ్రీ కోయ శ్రీహర్ష, జిల్లా కలెక్టర్, నారాయణపేట గారి ఆలోచనల ప్రతిరూపమే వేసవి వినోదం (ఆడుతూ పాడుతూ నేర్చుకుందాం). ఈ కార్యక్రమం 18 మే, 2023న ప్రారంభించారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లతో 25 రోజులపాటు ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగింది.

**వెలుగు - అభ్యాస మిత్ర**

వేసవి సెలవుల అనంతరం కనీస అభ్యసన స్థాయిలను సాధిస్తూ తరగతి స్థాయి సామర్థ్యాలను చేరుకునేలా విద్యార్థులను సంసిద్ధులను చేయుటకు రూపొందించబడ్డ కార్యక్రమం వెలుగు–అభ్యాస మిత్ర. ఈ కార్యక్రమం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన విద్యా దినోత్సవం నాడు జూన్ 20 రోజున శ్రీమతి వనజమ్మ, జెడ్.పి.ఛైర్మన్ గారు మరియు శ్రీ కోయ హర్ష, జిల్లా కలెక్టర్ నారాయణపేట గార్లచే ప్రారంభించబడింది.

**JOLLY PHONICS**

ఆంగ్లభాషలో మాట్లాడటం, ధారాళంగా చదవడం ద్వారా అభ్యాసనస్థాయిలను సాధించుటకు 1,2 తరగతుల విద్యార్థుల కొరకు అమలు చేస్తున్న కార్యక్రమమే జాలి ఫోనిక్స్. ఈ కార్యక్రమాన్ని బలోపేతం చేసేందుకు జాలి ఫోనిక్స్ బృందాలు మూడు నెలలకు ఒకసారి పాఠశాలలను పరిశీలించి అవసరమైన సూచనలు ఇవ్వడం జరుగుతున్నది.

**జిల్లా రిసోర్స్ పర్సన్స్**

జిల్లాలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలను కార్యక్రమాలను బలోపేతం చేయడానికి రోజువారి బోధనాభ్యసన కార్యక్రమాలలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారానికి సహకారం అందించి ప్రోత్సహించడానికి జిల్లా రిసోర్స్ పర్సన్స్‌ను ప్రత్యేక పరీక్ష ద్వారా ఎంపిక చేయడమైనది. వీరికి అంకురం స్వచ్ఛంద సంస్థ (Alokit foundation) ద్వారా Facilitation Skills పై శిక్షణ ఇవ్వడం జరిగింది.

**మౌలిక భాషా గణిత సామార్థ్యల సాధన (FLN 2.0)**

రాష్ట్ర స్థాయిలో అమలవుతున్న FLN 2.0 ను మరింత పటిష్ఠంగా నిర్వహించుట కొరకు కలెక్టర్ గారు ప్రతి మండలంలోని పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా లేదా జూమ్ ద్వారా వారాంతపు మండల సమీక్షలు

నిర్వహించడం జరుగుతున్నది. ఈ సమావేశాలలో మంచి ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయులను, ఆయా పాఠశాలలను అభినందించడం జరుగుతున్నది.

**పాఠశాల సముదాయ సమావేశాల నిర్వహణ**

నిరంతర వృత్తిపర అభివృద్ధి (Continuous professional development (CPD)) లో భాగంగా జరిగే స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఫలవంతంగా నిర్వహించుట కొరకు కాంప్లెక్స్ సెక్రటరీ మరియు స్ట్రాంగ్ టీచర్స్‌తో ముందుగానే సమావేశం ఏర్పాటు చేసి కాంప్లెక్స్ మీటింగ్ యొక్క ఎజెండా రూపొందించడం, అలాగే చేపట్టవలసి అంశాలను చర్చించడం జరుగుతున్నది. హాజరైన వారి వివరాలను QR CODE ద్వారా Online Attendance, Pre Test & Post Test కూడా నిర్వహించడం జరుగుతుంది.

**గ్రంథాలయాల నిర్వహణ**

ప్రాథమిక దశ నుండే పిల్లలు పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించుట కొరకు ప్రత్యేక ప్రణాళికతో రూమ్ టు రీడ్ మరియు అంకురం సహకారంతో జిల్లా వ్యాప్తంగా స్నేహపూర్వక గ్రంథాలయాలను ఏర్పాటు అమలు పరచడం వలన పిల్లల్లో పఠన నైపుణ్యాలు పెంపొందించడం కోసం కృషి చేయడం జరుగుతున్నది.

**తల్లిదండ్రుల – ఉపాధ్యాయుల సమావేశం (PTM)**

ప్రతినెలా మూడవ శనివారం నాడు జిల్లా వ్యాప్తంగా SMC ల ఆధ్వర్యంలో పిటీఎం లు చాలా విజయవంతంగా నిర్వహించడం జరుగుతున్నది. సెక్టోరియల్ అధికారులు మండల నోడల్ ఆఫీసర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు మరియు డిఆర్పిలు పాఠశాలలను PTM సమావేశ సమయంలో సందర్శించి అవసరమైన సూచనలు చేయడం జరుగుతున్నది. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన, పాఠశాల విద్యార్థుల స్థాయిలను చర్చించడం పాఠశాల అవసరాలను తీరుస్తున్న పోషకులు, ఎస్ఎంసి సభ్యులు, దాతలను గురించి తెలియజేస్తూ,వారిని సన్మానించడంతోపాటు ఇతరులను ప్రోత్సహిస్తూ PTMs ను నిర్వహిస్తున్నారు.

## NO BAG DAY :-

తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ప్రవేశ పెట్టిన నో బ్యాగ్ డే ను ప్రతి నెల నాలుగవ శనివారం నాడు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా క్షేత్ర పర్యటనలు నిర్వహించి అనుభవాల ద్వారా నేర్చుకోవడాన్ని ప్రోత్సహిస్తూ, సహ పాఠ్య కార్యక్రమాల అమలు ప్రభావవంతంగా జరుగుతున్నది.

## అభ్యాసన సామాగ్రి మేళా

నారాయణపేట జిల్లాలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలలోని ప్రతి ఉపాధ్యాయుడు తరగతి వారీగా మరియు విషయాల వారీగా రెండు అంశాలలో బోధనాభ్యసన సామాగ్రిని రూపొందించి కాంప్లెక్స్ స్థాయిలో మరియు మండల స్థాయిలో TLM మేళాలు నిర్వహించడం జరిగింది.

మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన బోధనాభ్యసన సామాగ్రిని రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా స్థాయిలో తేదీ:20-6-2023 నాడు జిల్లా పరిషత్ చైర్మన్ వనజమ్మ గారు మరియు జిల్లా విద్యాధికారి రవీందర్ గారు ప్రారంభించడం జరిగింది. ఈ బోధన అభ్యసన సామాగ్రిలో పరిశీలిస్తూ కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష గారు ఉపాధ్యాయులు సృజనాత్మకంగా తయారుచేసిన బోధనాభ్యసన సామాగ్రిని పరిశీలించు ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించడం జరిగింది. బోధనాభ్యసన సామాగ్రిని ఉపయోగించి బోధన జరపడం వల్ల విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అవగాహన చేసుకోవడంతోపాటు వారిలో సృజనాత్మకత పాఠ్యాంశాల పట్ల ఆసక్తి పెరుగుతుందని చెప్పారు.

### కళా ఉత్సవ్

జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీలు 14 నవంబర్, 2023న స్థానిక బాల కేంద్రం నందు నిర్వహించడం జరిగింది. జిల్లాలోని వివిధ మండలాల నుండి ప్రభుత్వ, ప్రైవేటు, TSWREIS మరియు కేజీబీవీ విద్యా సంస్థల నుండి 80 మంది సెకండరీ స్థాయి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ జిల్లా స్థాయిలో వివిధ విభాగాలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు 15, 16 నవంబర్ 2023న Centre for Cultural Resources and Training (CCRT), హైదరాబాదు లో జరిగిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో పాల్గొనడం జరిగింది. గతంలో నిర్వహించిన కళా ఉత్సవ్ పోటీలలో సితార్ విభాగంలో జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన కుమారి సువర్ణ మరియు రాష్ట్రాస్థాయిలో బహుమతులు పొందిన చి॥ మహేందర్‌లను స్ఫూర్తిగా తీసుకొని మరింతమంది విద్యార్థులు రాబోయే కళాఉత్సవ్‌లలో పాల్గొన గలరు.

## పాఠశాలలో నిర్వహించుకోదగ్గ ముఖ్యమైన దినోత్సవాలు

జనవరి 1- గ్లోబల్ ఫ్యామిలీ డే :-
జనవరి 4 – ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం :-
జనవరి 6 – ప్రపంచ యుద్ధ అనాథల దినోత్సవం :-
జనవరి 9 – ప్రవాసీ భారతీయ దివస్ :-
జనవరి 11 – లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి :-
జనవరి 12 – జాతీయ యువజన దినోత్సవం (స్వామి వివేకానంద జయంతి) :-
జనవరి 15- ఇండియన్ ఆర్మీ డే :-
జనవరి 23-పరాక్రమ దివస్ (నేతాజీ జయంతి)
జనవరి 24- ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ డే :-
జనవరి 24- జాతీయ బాలిక దినోత్సవం :-
జనవరి 25- నేషనల్ ఓటర్స్ డే :-
జనవరి 25-జాతీయ పర్యాటక దినోత్సవం :-
జనవరి 26- భారత గణతంత్ర దినోత్సవం :-
జనవరి 28- లాలా లజపతిరాయ్ జయంతి :-
జనవరి 30 –గాంధీ వర్ధంతి (అమరవీరుల దినోత్సవం)

**ఫిబ్రవరి నెల :-**

1 ఫిబ్రవరి :- ఇండియన్ కోస్ట్ గార్డ్ డే
4 ఫిబ్రవరి :- అంతర్జాతీయ మానవ స్వాభ్రాతృత్వ దినోత్సవం, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం
10 ఫిబ్రవరి :- నేషనల్ డి వార్మింగ్ డే
13 ఫిబ్రవరి :- భారత జాతీయ మహిళా దినోత్సవం, ప్రపంచ రేడియో దినోత్సవం
20 ఫిబ్రవరి :- ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం
21 ఫిబ్రవరి :- అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం
28 ఫిబ్రవరి :- జాతీయ సైన్స్ దినోత్సవం

## నీతికథ
## చెడు అలవాట్లు మొగ్గలోనే తుంచేయ్యాలి



ఒక ధనికుడు తన పిల్లవాడు చెడు అలవాట్లని చూసి చాలా విచారించాండు. ఒక వివేకవైన సలహాదారుడిని ఈ విషయం కోసం నియమించాడు. ఆ పెద్ద మనిషి ఆ పిల్లవాడిని తనతో విహారానికి తీసుకెళ్లాడు. అడవి దారిలో పిల్లవాడికి చిన్న చిన్న మొక్కలు చూపి, వాటిని పీకమన్నాడు. పిల్లాడు చాలా సులువుగా తీసేసాడు.

ఇంకా కొంత ముందుకెళ్లాక, కొంచం పెరిగిన మొక్కలని చూపి, “పీకగలవా?” అన్నాడు. వెంటనే, ఉత్సాహంగా పీకి చూపించాడు. ఇంకా ముందుకి వెళ్ళాక, పొదని మొట్ట పెరికించగలవా? అని అడిగాడు. కొంచం కష్టపడి అది కూడా ఎలాగో పెరికించాడు.

ఇంకా పెద్ద చెట్టు చూపి, దానిని పీకగలవా అని అడిగాడు. “నా వల్ల కాదన్నాడు.” చూసావా మరి? మన అలవాట్లు ఇలాగే పాతుకుపోయాక పీకలేము. లేతగా ఉన్నప్పుడు చెడ్డ అలవాట్లని వదిలెయ్యాలి. మంచి అలవాట్లని నాటుకోవాలి. పెంచుకోవాలి” అని ఉపదేశించాడు.

నీతి: చెడ్డ అలవాట్లని వదిలించుకోవటం కష్టం. మొదట్లోనే వాటిని వదిలిపెట్టాలి.

చిన్న విజయాన్ని చూసి మురిసిపోవద్దు. అది తొలి అడుగు మాత్రమే, గమ్యం కాదు.-అబ్దుల్ కలాం

స్థానిక ఉత్సవాలు

# బావాజీ జాతర




గిరిజన భక్తజనుల పవిత్ర స్థలం అయిన గురులోకమసంద్ మహారాజ్ దేవస్థానం ప్రస్తుత నారాయణపేట జిల్లాలో మద్దూరు మండలానికి చెందిన తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో నిలబడి ఉంది. ఇక్కడే గురులోకమసం మహారాజు వారి జీవ సమాధి భక్తులకు కనిపిస్తుంది. ఈ దేవస్థానం క్రీస్తుశకం 17 శతాబ్దం నాటిది. ఇక్కడ స్వామివారికి ప్రతి సంవత్సరం చరిత్ర శుద్ధ పౌర్ణమి నాడు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. గర్భగుడిలో సేవాలాల్ మహారాజ్ కూర్చునే పవిత్రమైన ప్రదేశాన్ని "మజీ" గా పిలుస్తారు. క్రీస్తుశకం 16వ శతాబ్దంలో రాజస్థాన్లోని చంద్రకల్ గ్రామంలో చైత్ర శుద్ధ పౌర్ణమి నాడు శ్రీమతి లక్ష్మీబాయి, శ్రీ రాంజీ మహారాజ్ పుణ్య దంపతులకు లోకాలాల్ మహారాజ్ జన్మించారు. లోకాలల్ తన 12వ ఏటనే దేశ సంచారం చేస్తూ రాజస్థాన్లోని చిత్తోర్ గ్రామ అమ్మవారి ఆలయంలో కఠోర తపస్సు చేయగా కాళికామాత ప్రత్యక్షమై దేశ సంచారం చేస్తూ గిరిజనులకు సద్బుద్ధిని కలిగే విధంగా దైవ ప్రార్థనలను బోధించమని ఆదేశించింది. ఈ ఆదేశాలతో లోకాలాల్ అమృత్సర్ స్వర్ణ దేవాలయంలో 12 సంవత్సరాలు భక్తిశ్రద్ధలతో గురు గ్రంథం పఠనం చేసి గురు గోవింద్ సింగ్ వారి సాంగత్యంలో గురు బోధ తీసుకొని అక్కడి నుండి ప్రస్తుతం ఉన్న ప్రాంతానికి గుర్రం పై వచ్చి ఇక్కడ జీవ సమాధి అయినారు.



ఈ దేవాలయ ప్రాంగణంలో పురాతన ఊడలమర్రి చెట్టు గుడికి ఎడమవైపున ఉంది. ఈ మర్రిచెట్టు కిందనే స్వామి వారు ధ్యానం చేసేవారు. స్వామివారి మహత్యము గల దర్శన భాగ్యంగా భక్తులు వారికి ముడుపులు కట్టి కోరిక తీర్చమని మొక్కడం నేటికీ ఆనవాయితీగా వస్తుంది. ఇక్కడ దేవాలయం దక్షిణ శైలి, నగర శైలి, ఇండో ఇస్లామిక్ శైలి మరియు గురుద్వార శైలిలో మొత్తం నాలుగు శైలులతో అత్యంత సుందరంగా నిర్మించడం జరిగింది.

దక్షిణ భారతదేశంలో సమ్మక్క సారక్క తర్వాత జరిగే అతిపెద్ద గిరిజన జాతర మన నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలం తిమ్మారెడ్డిపల్లి లో జరుగుతుంది. నాలుగు రోజులపాటు వైభవంగా కొనసాగి ఉత్సవాల్లో మొదటి రోజు ధ్వజారోహణ వేడుక జరుగుతుంది. రెండవ రోజు రథోత్సవ వేడుక కొనసాగుతుంది. అప్పుడు ఆలయ ప్రాంగణమంతా భక్తజనుల ఆరాధన నినాదాలతో కిటకిటలాడుతుంది. మూడవరోజు స్వామి వారి రథాన్ని భక్తులు పవిత్ర నామస్మరణతో లాగుతారు. నాలుగవ రోజు శ్రీ కాళికాదేవి అమ్మవారికి భక్తులు పోటెళ్లను బలియిచ్చి మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు.

పర్యాటక ప్రదేశం

# ముడుమాల్ రాతియుగం నాటి నిలువు రాళ్ళు



సంపద, శిలలు, శాసనాలు ఎంతో విలువైన చరిత్ర మన కందించే తీపి జ్ఞాపకాలు వందల, వేల వేల క్రితం నాటి స్మారక చిహ్నాలు. చరిత్రనే కాదు వాటి నేపథ్యం ప్రత్యేకతను కూడా చాటి చెబుతున్నాయి. అంతటి ఘన చరిత్ర ఉన్న మైలురాళ్లు ఈ ముడుమాల్ నిలువు రాళ్లు . క్రీస్తుపూర్వం సుమారు 3500 ఏళ్ల నాటి క్రిందట ఏర్పాటైన ఈ నిలువురాళ్లు వెయ్యికి పైగా చిన్నచిన్న రాళ్లు, మరియు 80 ఎకరాలలో 80 నిలువు రాళ్లు ఉన్నాయి. ఇవి సుమారు 12 నుంచి 14 అడుగుల పొడవు (ఎత్తులో) అమర్చబడినట్టుగా ఉన్న శిలయుగపు శిలలు.

రాళ్ల నీడ మారితే కాలం మారుతుంది ...!!

ఇప్పుడున్న వాతావరణ మార్పులను తెలుసుకునేందుకు ఆధునిక పరిజ్ఞానం అందుబాటులో ఉంది. కానీ 3000 వేల ఏళ్ల క్రితం ఈ నిలువురాళ్ల నీడ ఆధారంగానే అప్పటి ప్రజలు రుతువులు, కాలాలను గుర్తించేవారని పరిశోధకులు చెబుతున్నారు. సూర్యుడి గమనాన్ని బట్టి పడే ఈ రాళ్ల నీడల ఆధారంగా వాతావరణ మార్పులను అప్పటివారు గుర్తించేవారని అంచనా వేస్తున్నారు. అంటే రాళ్ల నీడలు ఒక క్రమంలో ఒక నిర్దిష్ట ప్రాంతంలో పడగానే ఋతుపవనాలు ప్రారంభమవుతాయని, నీడలు మరో క్రమంలో మరో చోటికి మారితే ఎండాకాలం వచ్చిందని తెలుసుకుంటారని నిపుణుల బృందం గుర్తించినారు.

ఆసియాలోని అత్యంత అరుదైన గండ శిలలు

ఆదిమానవుల ఊహాశక్తికి మేధస్సుకు మూడుమాల్ నిలువురాళ్లు ఒక చిహ్నమని పరిశోధకులు చెబుతున్నారు. ఆసియాలోని ఇవి అత్యంత అరుదైన గండశిలలు అని వీటిని బృహత్ శిలాయుగం నాటి చారిత్రక సంపదగా వారు భావిస్తూ, బృహత్ శిలా యుగానికి చెందిన సమాధులను గుర్తుగా భారీ రాళ్ళను పాతుతారన్నారు .ముడుమాల్ పరిధిలో గండశిలలను క్రమ పద్ధతిలో పాతిన ఆ తీరును గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలను ఆశ్చర్యపరుస్తుందంటున్నారు. మొట్టమొదటిసారిగా ముడుమాల్ నిలువురాళ్ల ప్రాంతాన్ని విదేశీ పురాతత్వ శాస్త్రవేత్త 1956 వ సంవత్సరంలో అల్బన్ గుర్తించారు. నాలుగు దశాబ్దాల తర్వాత హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ శాఖ కేపీ రావు సందర్శించారు .ఆ తర్వాత గండ శిలలపై పరిశోధనల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి రావడానికి కారణమయ్యారు .అనంతరం

ఆస్కార్ అవార్డు అందుకున్న తొలి తెలుగు చిత్రం ఏది?



మేఘాలుతిక్ ఆస్ట్రానమీ అంటే బృహత్ శిలాయుగపు ఖగోళ శాస్త్రానికి ముడుమాల్ ప్రాంతం ఒక మ్యూజియం గా మారింది..

**స్కై మ్యాప్:** నిలువురాళ్లను ఆనాటి ఖగోళ పరిశోధన శాలగా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. క్రీస్తు పూర్వం 500 క్రితమే ఇక్కడి వాళ్లు స్కై మ్యాప్ తయారు చేసుకున్నారని అప్పటి స్కై మ్యాప్ ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉందని అప్పటి స్కై మ్యాప్ ఇప్పుడున్న ఖగోళ శాస్త్రవేత్తలు రూపొందించిన ఆధునిక స్కై మ్యాప్ కు పోలికలు ఉన్నట్లు గుర్తించారు. ఆకాశంలో నక్షత్రాలను చూసి దిక్కులను సమయాన్ని కచ్చితంగా గుర్తించేందుకు తోడ్పడే సప్తర్షి మండలాన్ని ఒక రాతిపై ఆనాడే చెక్కారు. నిలువురాళ్లకు కేంద్ర బిందువుగా దాన్ని ఏర్పాటు చేశారు నక్షత్రాలు గ్రహాల కదలికలను పరిశీలించడానికి క్రీస్తుపూర్వం 500 ఏళ్ల క్రితం తయారు చేసినట్టు చెబుతున్న స్కై మ్యాప్ ఇది తెలంగాణలోని చారిత్రక ప్రాంతమైన ముడుమాలలో ఉన్న నిలువు రాళ్ళను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి .ఇటీవలే రామప్ప గుడికి యునెస్కో గుర్తింపు వచ్చిన నేపథ్యంలో ఎంతో చరిత్ర ఉన్న నిలువు రాళ్లకు సైతం యునెస్కో గుర్తింపు తీసుకువస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉన్నదని తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ప్రయత్నాలు ప్రారంభించింది .ఆ సంస్థ గ్లోబల్ ప్రెసిడెంట్ సందీప్ మక్తాలా ఆధ్వర్యంలోని బృందం ఆ దిశగా కృషి చేస్తున్నది. ఆసియా ఖండంలో ఉన్న ఏళ్ల కిందటి నాటి చారిత్రక ఆస్ట్రోనామికల్ అబ్జర్వేటరీగా నిలువురాళ్లకు గుర్తింపు ఉన్నది ఆది మానవుడి కాలంలో ప్రతిష్టించిన నిలువురాళ్లకు తగినంత గుర్తింపు దక్కకపోవడం పర్యాటక ప్రాంతంగా ఆదరణ లభించలేదు. మన పూర్వీకులుకు ఖగోళ శాస్త్రం మీద విపరీతమైన అవగాహన ఉందని చెప్పేందుకు నిలువు రాళ్ళే ఉదాహరణ దక్షిణాసియాలో అతి పురాతనమైన నక్షత్ర మండలం చిత్రించింది ఇక్కడే .కొరియా, జపాన్ వంటి దేశాల్లోనూ ఇలాంటివి ఉన్నాయి. వాటితో పోలిస్తే మన ముడుమాల్లో ఉన్న నిలువురాళ్లు పెద్దవి. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించదగ్గ ప్రాంతం ఇది ముడుమాల్ నిలువురాళ్ల ప్రాంతాన్ని పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ గండ శిలల విశిష్టతను, ఆదిమానవుల తయారుచేసుకున్న స్కై మ్యాప్ గురించి విద్యార్థుల చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు భవిష్యత్తులో తెలుసుకోవాలని ఉద్దేశంతో పలు పాఠశాలల ఉపాధ్యాయులు ఈ నిలువురాళ్ల ప్రాంతానికి తీసుకెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. నిలువురాళ్ల ప్రాంతాన్ని ముడుమాల్ పర్యాటక ప్రాంతంగా చేయాలని ఆశిస్తున్నారు. ఈ ముడుమాల్ నిలువురాళ్ల ప్రాంతానికి మహబూబ్నగర్ జిల్లా 160 నెంబర్ జాతీయ రహదారి నుండి బస్సు ,కారు సౌకర్యం దాంతోపాటు రైలు సౌకర్యం కూడా కలదు. అటు కర్ణాటక ,రాయచూరు జిల్లా నుంచి బస్సు రైలు సౌకర్యం కూడా ఉన్నది.

శాంతంగా ఉండే వారి మనసు స్వర్గం లాంటిది-రవీంద్రనాథ్ ఠాగూర్

బెస్ట్ ప్రాక్టీసెస్

## మూతపడే స్థాయి నుండి మురిపించే స్థాయికి

**పాఠశాల పేరు** : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఊట కుంట తండా

**మండలం** : నారాయణపేట

**ప్రధానోపాధ్యాయుని పేరు** : తార్యా నాయక్

**The Challenge** : పాఠశాలలో విద్యార్థుల నమోదు చాలా తక్కువగా ఉండడం విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు లేకపోవడం పాఠశాల పై సమాజం మరియు తల్లిదండ్రులకు సరైన అభిప్రాయం లేకపోవడం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల పట్ల మక్కువ చూపడం పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడం

**The Intervention** : కరోనా మహమ్మారి కారణంగా పాఠశాలకు రాలేని విద్యార్థులకు ప్రభుత్వము ఏర్పాటు చేసిన డిజిటల్ పాఠ్యాంశాలను విద్యార్థులు అభ్యసించే విధానాన్ని పరిశీలించడం జరిగింది ఆ సమయంలో ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకొనుటకు పాఠశాలకు వచ్చేవారు ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఒకే చోట చేర్చి వారం రోజులపాటు ఆసక్తికరంగా బోధనా అభ్యసన ప్రక్రియను కొనసాగించడం వలన ప్రభుత్వ పాఠశాల పై మరియు ఉపాధ్యాయులపై నమ్మకం పెంపొందింది. విద్యార్థులు పాఠ్యాంశాలతోపాటు సహ పాఠ్య కార్యక్రమాలైనా ఆటలు, పాటలు, నృత్యాలు, నాటికలు, ప్రత్యేక దినోత్సవాలు, క్షేత్ర పర్యటనలు వంటి రకరకాల కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనడం తల్లిదండ్రులు గమనించడం జరిగినది. తద్వారా పాఠశాలలో విద్యార్థుల నమోదు క్రమంగా పెరిగినది.

**The change :** ప్రస్తుతం పాఠశాల నమోదు 8 గురు విద్యార్థుల నుండి 63 కు చేరింది ప్రతిరోజు బడికి 80% పైగా విద్యార్థులు హాజరవుతున్నారు. గ్రామస్తులు పాఠశాలకు అవసరమైన మరమ్మత్తులను చేయడం, గోడలకు పెయింటింగ్ వేయడం, క్రీడా సామాగ్రిని మరియు టెలివిజన్ అందించడం ద్వారా పాఠశాల అభివృద్ధికి సహకరించారు. ఉపాధ్యాయుల కృషి వలన సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు విద్యార్థులు మంచి ప్రగతిని సాధించడం జరిగినది. గౌరవ జిల్లా కలెక్టర్ గారు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా తమ ఛాంబర్ కు పిలిపించుకొని అభినందించడం జరిగినది. ఈ విధంగా మా పాఠశాల మూతపడే స్థాయి నుండి మురిపించేస్తాయికి ఎదిగినది.

## బెస్ట్ ప్రాక్టీసెస్

# అభ్యాస లోగిలి

**పాఠశాల పేరు** : మండల పరిషత్ కేంద్రం ప్రాథమిక పాఠశాల, కిష్టాపూర్

**మండలం** : ధన్వాడ

**ప్రధానోపాధ్యాయుని పేరు** : సుధీర్ కుమార్

**The Challenge** : విద్యార్థుల గైర్హాజరు కొందరు విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలు లేకపోవడం ఉపాధ్యాయుల కొరత

**The Intervention** : ప్రజల భాగస్వామ్యంతో పాఠశాలకు అవసరమైన వనరులను సమీకరించుకోవడం మరియు తల్లిదండ్రులతో చర్చించి గైరహాజరును తగ్గించాలని నిర్ణయించడం జరిగినది దానిలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు దాతలు విద్యాభిమానుల సహకారంతో ఒక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా అభ్యాసలోగిలి కార్యక్రమానికి అందరి భాగస్వామ్యంతో 1,50,000/- రూపాయల నిధులను సమీకరణ చేయడం జరిగింది. విద్యార్థులలో సామర్థ్యాలు పెంపొందించుటకు కృషి చేయడం జరిగినది. విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగినది. విద్యార్థులకు అల్పాహారం అందజేయడం జరిగినది. ఇందుకోసం ఉపాధ్యాయులకు సహకారంగా ఇద్దరు ప్రత్యేక వాలంటీర్లను నియమించుకోవడం జరిగింది. పాఠశాలలో బోధన అభ్యసన ప్రక్రియను ఆసక్తిగా మరియు అర్థవంతంగా నిర్వహించడంతో విద్యార్థులు ఇష్టంగా హాజరవుతున్నారు. తద్వారా విద్యార్థుల గైర్హాజరు పూర్తిగా తగ్గిపోయింది





## బెస్ట్ ప్రాక్టీసెస్

# వినూత్న బోధనతో ఆంగ్లభాషాలో సాధించిన ప్రగతి

**పాఠశాల పేరు** : మండల పరిషత్, ప్రాథమిక పాఠశాల, దుప్పటి గట్టు

**మండలం** : మద్దూరు మండలం

**ప్రధానోపాధ్యాయుని పేరు** : బాలయ్య

**The Challenge** : మూడు, నాలుగు మరియు ఐదవ తరగతి విద్యార్థులు ఆంగ్లం చదవడం మరియు రాయడంలో వెనుకబాటుతనం.

**The intervention** : ఆంగ్లంలో విద్యార్థుల వెనుకబాటును గుర్తించిన ఉపాధ్యాయ బృందం క్షుణ్ణంగా సమీక్షించి మూడు, నాలుగు మరియు ఐదు తరగతులకు జాలి ఫోనిక్స్ వారు సూచించిన విధానాలను సమర్థంగా అమలు చేయుటకు వీలుగా ఒక ప్రణాళిక తయారు చేసుకోవడం జరిగింది. ఆ ప్రణాళిక ప్రకారం బోధించడం ప్రారంభించి విద్యార్థుల హోంవర్క్ ను కూడా తరగతి గదిలోనే చర్చిస్తూ రాయించడం జరిగింది. జాలి ఫోనిక్స్ బృందం అందించిన శిక్షణ మెలుకువల ఆధారంగా విద్యార్థులకు జాలి ఫోనిక్స్ పాఠ్యప్రణాళిక బోధించడం జరిగింది. తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉపాధ్యాయులు అనుకున్న లక్ష్యాలను, ఆంగ్ల బోధన మరియు జాలి ఫోనిక్స్ గురించి చెప్పి ఇంటి దగ్గర పిల్లలను ఆంగ్లం చదవడానికి ప్రోత్సహించమని చెప్పడం జరిగింది.



**The change** : జూలై నుండి డిసెంబర్ వరకు జాలి ఫోనిక్స్ విధానాలను క్రమబద్ధంగా అమలుపరచడం వల్ల మూడు నుండి ఐదు తరగతుల పిల్లలు ఆంగ్లంలో చదివే నైపుణ్యాలు బాగా అభివృద్ధి చెందాయి. ఒకటి రెండవ తరగతి విద్యార్థులు కూడా 8 అక్షరాల పదాలను ఫోనిక్స్ సహాయంతో చదవగలుగుతున్నారు. మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులు దాదాపు 85% పైగా ఆంగ్ల పాఠ్యాంశాలను చదవగలుగుతున్నారు. గణితం పుస్తకం, వర్క్ బుక్ ఆంగ్ల మాధ్యమంలో ఉన్నా కూడా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకొని చక్కని ప్రతిభ కనబరుస్తున్నారు. గౌరవ జిల్లా కలెక్టర్ గారు మండల స్థాయిలో సమీక్షా సమావేశంలో దుప్పటి గట్టు పాఠశాలను ప్రస్తావిస్తూ ఆంగ్ల సామర్థ్యాలలో విద్యార్థుల ప్రగతిని ప్రత్యేకంగా అభినందించారు.

బెస్ట్ ప్రాక్టీసెస్

## ఆంగ్ల మాధ్యమం సాధించిన ప్రగతి

పాఠశాల పేరు : మండల పరిషత్, ప్రాథమిక పాఠశాల (బాలికలు), కోస్గి
మండలం : కోస్గి
ప్రధానోపాధ్యాయుని పేరు : బ్రహ్మయ్య

**The Challenge** : ప్రైవేటు పాఠశాలలతో పోటీ తల్లిదండ్రులకు ఆంగ్లమాధ్యమంపై కల ఆసక్తితో ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం

**The intervention** : విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం ప్రధానోపాధ్యాయులు మరియు సహ ఉపాధ్యాయుల సమిష్టి నిర్ణయంతో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించడం జరిగింది. ఆ సమయంలో విద్యార్థుల సంఖ్య 63 ప్రతిరోజు ఉపాధ్యాయులు పాఠశాల ప్రార్థన సమయానికి ముందుగా పాఠశాలకు వచ్చి వెనకబడిన విద్యార్థులకు బోధించడం, అభ్యాసం కల్పించడం వారి పనిని ఉపాధ్యాయులు పరిశీలించడం జరిగింది. ఏ విద్యార్థి అయినా కనీసం రెండు రోజులు బడికి రాని పక్షంలో ఆ విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్ చేసి కారణం తెలుసుకోవడం లేదా నేరుగా వాళ్ళ ఇంటికి వెళ్లి బడికి పంపే టట్లుగా సూచనలు చేయడం జరిగింది. విద్యార్థుల అభ్యాసన మెరుగుదలకు తల్లిదండ్రుల సహకారాన్ని తీసుకోవడం జరిగింది .తల్లిదండ్రుల సమావేశానికి అందరూ తల్లిదండ్రులు క్రమం తప్పకుండా హాజరయ్యేటట్లు చేయడం జరిగింది.





**The change** : 2017-18 విద్యా సంవత్సరంలో 63 మందికి గల నమోదు ప్రస్తుతం 139 కి పెరిగింది. కోస్గి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ తన పిల్లలిద్దరిని 2019-20 విద్యా సంవత్సరంలో పాఠశాలలో చేర్చడం జరిగింది .పాఠశాలలో చేర్పించిన తర్వాత తమ పిల్లలు చక్కగా చదువుతున్నారని సంతోషించి తన సొంత ఖర్చులతో ప్రహరీ గోడ నిర్మాణానికి పెయింటింగ్ కలిపి ఒక లక్ష రూపాయలు ఖర్చు చేశారు గతంలో ఒక నవోదయాతో పాటు ప్రతి సంవత్సరం మోడల్ స్కూల్ గురుకుల పాఠశాలలో సీట్లను సాధించడం జరుగుతున్నది పాఠశాల నుండి మండల స్థాయిలో నిర్వహించిన స్పెల్లింగ్ అండ్ ఇంగ్లీష్ వర్డ్స్ పోటీలో ఇద్దరు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు.

## బెస్ట్ ప్రాక్టీసెస్

### సమాజ భాగస్వామ్యంతో సాధించిన ప్రగతి

**పాఠశాల పేరు** : మండల పరిషత్, ప్రాథమిక పాఠశాల, అవుసులోనిపల్లి

**మండలం** : ఊట్కూరు మండలం

**ప్రధానోపాధ్యాయుని పేరు** : సి. చంద్రశేఖర్ రెడ్డి

**The Challenge** : పాఠశాలకు భౌతిక వసతులు ఉపాధ్యాయులు, సమకూర్చుకోవడం

**The intervention** : ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ ఆధ్వర్యంలో గ్రామస్తుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది పాఠశాలకు రక్షణ కూడా లేకపోవడం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా విద్యా వాలంటీర్లను నియమించాలని మౌలిక వసతుల కల్పన కోసమని విద్యాభివృద్ధి నిధి సమకూర్చాలని నిర్ణయించి అమలు చేయడం జరిగింది.








**The change :** లక్ష యాభై వేల రూపాయలు గ్రామస్తులు విరాళాల ద్వారా సమకూర్చారు. ఆ డబ్బుతో గ్రామస్తులే పాఠశాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఇద్దరు విద్యా వాలంటీలను సమకూర్చారు. మౌలిక వసతుల కల్పన కోసమని 50 వేల రూపాయలతో నిధిని ఏర్పాటు చేశారు. పాఠశాల నుండి ఆంగ్లభాష స్పెల్లింగ్ పోటీకి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అదేవిధంగా గురుకుల నవోదయ పాఠశాలలకు కూడా ఎంపిక కావడం జరిగింది. మా గ్రామంలోని పాఠశాలకు గ్రామస్తులందరూ చాలా చక్కని సహకార అందించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన చదువు అందించడం జరుగుతుంది. “పాఠశాలకు ఏదైనా అవసరం ఏర్పడితే గ్రామస్తులందరూ ముందుండి అవసరాలు తీర్చడానికి మాకు ఎప్పుడు సహాయం చేస్తూ ఉంటారు.

## బెస్ట్ ప్రాక్టీసెస్

# బడి బాగు – మన బాగు

| | | |
|---|---|---|
| **పాఠశాల పేరు** | : | మండల పరిషత్, ప్రాథమిక పాఠశాల, కొత్తపల్లి, |
| **మండలం** | : | నర్వ మండలం |
| **ప్రధానోపాధ్యాయులు** | : | ఎల్. ప్రదీప్ |
| **The Challenge** | : | గ్రామము నుంచి 1–5 తరగతులకు దాదాపుగా 50 మందికి పైగా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళేవారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు చాలా తక్కువ. |

**The intervention :** బడిబాగు – మన బాగు అనే నినాదంతో గ్రామస్తుల సహకారంతో చందా దాదాపు మూడు లక్షల రూపాయలతో ప్లాస్టరింగ్, విండోస్, డోర్స్, బండలు, పెయింటింగ్ చేయించి అదే విధంగా గ్రామపంచాయతీ వారి సహకారంతో దాదాపుగా 50వేల రూపాయల బడ్జెట్ తో ప్రతి తరగతి గదిలో ఒక ఫ్యాన్ మరియు ట్యూబ్ లైట్స్ , బల్బ్స్ ఫిట్ చేయించడం జరిగింది. పిల్లలు హ్యాండ్ వాష్ చేసుకునిటకు వీలుగా సింటెక్స్ మరియు బ్యాటరీ ఏర్పాటు జరిగింది. VJR ఫౌండేషన్ అధినేత శ్రీ వర్కటం జగన్నాథ రెడ్డి గారి సహకారంతో 40 వేల రూపాయల విలువైన స్మార్ట్ టీవీని పాఠశాలకు అందించడం జరిగింది.

**తల్లిదండ్రుల స్వచ్ఛంద సహకారం :** పాఠశాల లో ఉపాధ్యాయుల కొరత అధిగమించుటకు తల్లిదండ్రులను కోరగా స్వచ్ఛందంగా వారు ఒక్కొక్క పిల్లవాడు తరపున వెయ్యి రూపాయలు ఇవ్వడానికి ముందుకు రావడం జరిగింది వారి సహకారంతో గ్రామం నుంచి అర్హత కలిగిన ఇద్దరు వాలంటీర్లను పాఠశాలలో బోధనకై ఏర్పాటు చేశారు.



**The Change** : మొదట్లో కనీస వసతులు లేని పాఠశాల నుంచి నేడు సకల వసతులు కలిగిన పాఠశాలగా మారింది. పాఠశాలలో జరుగుతున్న మార్పులను గమనించినటువంటి గ్రామస్తులు, తల్లిదండ్రులు పెద్దకడుమూరు గ్రామంలోని ప్రైవేటు పాఠశాల నుంచి గత విద్యా సంవత్సరం దాదాపు గా 30 మంది విద్యార్థులను వారి తల్లదండ్రులు మా పాఠశాలలో చేర్పించడం జరిగింది. విద్యార్థులు నేడు ఆరోగ్యం – పరిశుభ్రతపై అవగాహనతో చక్కటి వేషధారణతో ఆరోగ్య నియమాలు పాటిస్తూ పరిశుభ్రంగా పాఠశాలకు వస్తున్నారు. ఆంగ్లంలో రాత నైపుణ్యాన్ని పెంపొందించటానికి ప్రతి రోజూ నోటు పుస్తకంలో ఒక పేజీ రాసే విధంగా కృషి చేయడం ద్వారా, పిల్లల రాత నైపుణ్యం చాలా వరకు మెరుగు పరిచగలిగాము.

పిల్లల్లో VOCABULARY development కొరకై words Laminated cards రూపంలో, ఇవ్వడం ద్వారా విద్యార్థులు వినియోగం పెరిగి నూతన పదజాలం పెంపొందించుకున్నారు.

ప్రతిరోజు 4, 5 తరగతులకు వారి రోజు వారీ కార్యకలాపాలను దినచర్య రూపంలో రాయించడం ద్వారా, అందులో అక్షర దోషాలను అలాగే వారి భావవ్యక్తీకరణలో భావ దోషాలు ప్రతిరోజు సవరించడం జరుగుతుంది. దీనివలన విద్యార్థులలో భావవ్యక్తీకరణ చాలా వరకు పెంపొందించగలిగాము.



**బెస్ట్ ప్రాక్టీసెస్**

# దాతల సహకారంతో పాఠశాల సామాగ్రి సమకూర్చి

**పాఠశాల పేరు** : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మొగల్‌మద్క

**మండలం** : దామరగిద్ద



**విరాళదాత పేరు** : కాషప్ప

**వస్తువులు** : జారుడు బండ, ఊయల,చుట్టూ తిరిగే యంత్రం, బ్యాలెన్సింగ్ యంత్రం.ఆడుకునే బాతు

**విలువ** :100000(లక్ష రూపాయలు) పాఠశాలలు అభివృద్ధి చేయాలంటే చుట్టూ ఉన్న సమాజం తోడ్పాటు అవసరం. మన జిల్లా లోని దామరగిద్ద మండలంలోని ప్రాథమిక పాఠశాల కానుకుర్తి లో 2022-23 విద్యా సంవత్సరం లో లిఎన్నారై గౌరవ శ్రీ కాశప్ప గారులి పాఠశాల విద్యార్థుల ఆటలాడుకోవడానికి లిలక్ష రూపాయలలి విలువగల క్రీడసామాగ్రి పాఠశాలకు ఇప్పించడం జరిగింది. అలాగే వ్యాపారవేత్త గౌ // శ్రీ దినేష్ అనే దాత 200 మంది విద్యార్థులకు కావలసిన లి25 వేల రూపాయల విలువగల టై బెల్ట్ మరియు ఐడి కార్డులను అందించడం జరిగింది.లి అలాగే లిగ్రామ సర్పంచ్ మహిపాల్ గారు విద్యార్థులు ఆడుకోవడానికి కావలసిన ఆట వస్తువులను 15000 విలువ చేసే వాటిని ఇప్పించడం జరిగింది. మరియు జాగృతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ మధుసూదన్ రెడ్డి గారు పాఠశాల లోని విద్యార్థులందరికీ 25 వేల విలువగల మధ్యాహ్న భోజనం ప్లేట్లను అందించడంలి సమాజ భాగస్వామ్యాన్ని అవకాశాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి పథంలో ప్రయాణించే పాఠశాలగా ప్రాథమిక పాఠశాల కానుకుర్తిని మనం ఒక మంచి ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఇదే కోవలో ఇంకెన్నో పాఠశాలలు మన జిల్లాలో వాటన్నింటిని మన రాబోయే సంచికలో మీ సహకారంతో అందరితో పంచుకుందాం, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతంచేద్దాం.






**దాత అభిప్రాయం :** నా స్వగ్రామం లో నేను విద్యను అభ్యసించిన పాఠశాలకు నా వంతు సహకారం అందించే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

**మీ పాఠశాలలో విజయవంతమైన కార్యక్రమము (బెస్ట్ ప్రాక్టీసెస్ ) గురించి ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పంపించండి. రాబోవు సంచికలలో ప్రచురించడం జరుగుతుంది.**

చిప్స్ ప్యాకెట్ లో నింపే వాయువు ఏది?

## టెక్నాలజీ

# స్వీయ అభ్యసనకు సులభ మార్గాలు




**ఇంటింటా చదువుల పంట (SwiftChat app)**

ఈ యాప్ 3 నుండి 10 తరగతుల విద్యార్థులకు ఇంటి దగ్గరే స్వీయ అభ్యసనానికి అవకాశాన్నిస్తుంది. ఇందులో విద్యార్థులు ప్రతి వారం పాఠశాలలో నేర్చుకున్న పాఠ్యాంశాలకు సంబంధించిన స్వీయ మూల్యాంకన కృత్య పత్రాలు అందుబాటులో ఉంటాయి. ఈ చాట్‌బోట్‌లో విద్యార్థుల ప్రాక్టీస్‌పై సరైన ఫీడ్ బ్యాక్‌ను అందజేస్తుంది.

**ఎలా చెయ్యాలో తెలుసుకుందాం**

ఇంటింటాల పంట బోట్‌లో ప్రాక్టీస్ చేయడం ప్రారంభించండి క్రింది సూచనలను అనుసరించండి:

1. మీ మొబైల్ ఫోన్‌లో SwiftChat యాప్‌ని Play store నుండి డౌన్‌లోడ్ చేసుకోండి.
2. మీ ఫోన్ నంబర్‌ను నమోదు చేయండి మరియు OTPని ఉపయోగించి మీ ఫోన్ నంబర్‌ను ధృవీకరించండి.
3. క్రింది లింక్‌పై క్లిక్ చేయండి మరియు చాట్‌ని ప్రారంభించండి హాయ్ లేదా హాలో అని పంపండి.
4. నేర్చుకునే మాధ్యమాన్ని ఎంచుకోండి (తెలుగు/ఇంగ్లీష్/ఉర్దూ)
5. 11 అంకెల స్కూల్ UDISE కోడ్‌ని నమోదు చేసి, నిర్ధారించండి. మీ క్లాస్ టీచర్ నుండి ఈ కోడ్‌ని పొందండి.
6. మీ అభ్యాసనమును కొనసాగించండి.




**Starfall App**

ఈ యాప్ ద్వారా పిల్లలు బాగా చదవగలరు!

ప్రతి విభాగం అచ్చు ధ్వని (ఉచ్ఛారణ) మరియు దాని సంబంధిత స్పెల్లింగ్‌ను కలిగి ఉంటుంది. విద్యార్థులు వివిధ రకాల ఆకర్షణీయమైన, చలనచిత్రాలు మరియు పాటల ద్వారా ధ్వని–స్పెల్లింగ్‌ను వింటారు, తాకుతారు, చదవగలుగుతారు మరియు చివరికి నైపుణ్యం పొందుతారు. విద్యార్థులు ఆడటానికి మరియు అన్వేషించడానికి ఈ యాప్‌ని ఉపయోగించండి ! సరదాగా పిల్లలు చదవడం నేర్చుకున్నప్పుడు మాట్లాడే మరియు వ్రాసిన భాషల మధ్య సంబంధాన్ని గుర్తించగలరు. ఈ యాప్ పాఠకులకు ఆంగ్ల భాష నేర్చుకునేవారికి అనుకూలమైనది.

అన్నింటికీ మించిన తప్పు అన్యాయం, అక్రమాలతో రాజీపడటమే-నేతాజీ సుభాష్ చంద్రబోస్

## సరదగా నేర్చుకుందాం...

### గమ్మత్తు ఆల్ఫాబెట్స్

**రెండు ఖాళీలలో ఒకే పదాన్ని ఉపయోగించి వాక్యాన్ని పూరించండి**

1) ________________తింటే ఆరోగ్యంగా________________తాము.
2) అమ్మా అ________________లోని గవ్వలు________________
3) ఆ చెట్టు ________________ ఈ చెట్టు వేరు________________గా ఉన్నాయి.
4) ________________ను అడగనిదే నా స్కూటరు________________ను.
5) ________________ బడిన ఇంట్లో పాటలు________________తున్నారేంటి.
6) ________________ఉల్లిగడ్డలు రోట్లో వేసి________________
7) ఈ________________తీసుకెళ్లి ________________దిక్కు ఇంట్లో ఇవ్వు.
8) ________________గా ఉన్నచోట ఈ వేప________________వేయండి.
9) ఆ ________________గిన్నెలోని________________సంకటి తీసుకురా.
10) ________________నీటిలో________________తుందా!.

---

దిగువ ఇంగ్లీష్ అక్షరాల ఉచ్ఛారణను గమనిస్తే కొన్ని పదాలు స్ఫురిస్తాయి. అలా పదాలను సూచించే ఆల్ఫాబెట్స్కు కొన్ని సూచనలిచ్చాము. కనుక్కోగలరేమో ప్రయత్నించండి?

1) వరసలో నిలబడమనే అక్షరం?
2) బోలేడంత నీటిని కలిగి వుండేది?
3) ఓ కూరగాయ?
4) ఓ కీటకం?
5) ఎప్పుడూ ప్రశ్నించే అక్షరం?
6) ప్రతీదానికి తలూపే అక్షరం?
7) అందర్నీ నువ్వు అని పిలిచే అక్షరం?

**సమాధానాలు :**
1) Q 2) C 3) P 4) B 5) Y 6) S 7) U

**సరదా గణితం :**

అడ్డు, నిలువు వరుసల లోని ఆధారాలకు తగినట్లు గళ్ళను సరైన అంకెలతో పూరించండి.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 12 | + | [ ] | = | 36 | | | | [ ] |
| | | ÷ | | ÷ | | | | + |
| [ ] | − | [ ] | = | 4 | | [ ] | | 23 |
| × | | = | | = | | ÷ | | = |
| [ ] | | 6 | | [ ] | × | 5 | = | [ ] |
| = | | | | | | = | | |
| 56 | | 20 | − | [ ] | = | 11 | | 3 |
| | | + | | × | | | | × |
| 84 | ÷ | [ ] | = | [ ] | | | | 13 |
| | | = | | = | | | | = |
| | | [ ] | | 63 | − | [ ] | = | [ ] |

LIVEWORKSHEETS

| | | | | |
|---|---|---|---|---|
| 1) పెరుగు | 2) ఏరు | 3) వేరు | 4) అమ్మ | 5) పాడు |
| 6) నూరు | 7) ఉత్తరం | 8) పొడి | 9) రాగి | 10) తేలు |

**క్విజ్**

## క్విజ్ ప్రశ్నలు

1. కాళ్లు లేవుగాని నడుస్తుంది. కళ్ళు లేవుగాని ఏడుస్తుంది ఏమిటది ?
   ఎ) మేఘం బి)మగ్గం సి)మేషం డి)వేగం
2. నేను మూడంకెల సంఖ్యను. నా రెండో అంకె మూడో అంకె కంటే నాలుగు రెట్లు పెద్దది, మొదటి అంకె రెండవ అంకె కంటే మూడు తక్కువ. అయిన నేను ఎవరిని ?
   ఎ) 121 బి)131 సి)141 డి) 151
3. జాతీయ సైన్స్ దినోత్సవం ఏ రోజు జరుపుకుంటారు.
   ఎ) 28 బి) 28 మార్చ్ సి) 28 ఏప్రిల్ డి) 28 మే
4. ఇస్రో చంద్రయన్-3 ను 2023 లో ఏ రోజు ప్రయోగించారు.
   ఎ)12 జులై బి)13 జులై సి) 14 జులై డి) 15 జులై
5. పాలలో అధికంగా లభించే విటమిన్ ఏది.
   ఎ) విటమిన్ ఏ బి) విటమిన్ బి సి) విటమిన్ సి డి) విటమిన్ డి
6. సూర్యుని కిరణాలు భూమిని చేరడానికి ఎంత సమయం పడుతుంది.
   ఎ)8 ని.25 సె బి) 9 ని.25 సె సి) 7 ని. 25 సె డి)6 ని. 25 సె
7. ఈ మధ్యకాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఏ దీవిని సందర్శించారు.
   ఎ) మాల్దీవ్స్ బి) అండమాన్ నికోబార్ దీవ్స్ సి) లక్ష దివ్స్ డి) పైవన్నీ.
8. 2024 సంవత్సరానికి గాను భారత ప్రభుత్వం క్రీడారంగంలో ఈ క్రికెటర్ కు అర్జున అవార్డు ను ఇచ్చారు.
   ఎ) కోహ్లీ బి) బుమ్రా సి) మహమ్మద్ షమి డి) ధోని
9. ఇటీవలి కాలంలో మరణించిన %వీ.నా%. స్వామినాథన్ గారు ఏ రంగానికి చెందినవారు.
   ఎ) వ్యవసాయ రంగం బి) పారిశ్రామిక రంగం
   సి) రాజకీయ రంగం డి) సినిమా రంగం
10. రైతులు పండించిన పంటను నూర్పిడి చేసే స్థలమును ఏమని పిలుస్తారు.
   ఎ) గాజ బి) కల్లం సి) వాకిలి డి) తరి

పై ప్రశ్నలకు జవాబులను కింది QR కోడ్ ను స్కాన్ చేసి పంపించండి. సరియైన సమాధానాలను పంపిన 10 విద్యార్థుల పేర్లను తదుపరి సంచికలో ప్రచురించబడును.

## సృజనాత్మకత కృత్యాలు

## విద్యార్థుల రచనలు

1. గాలిపటం

ఎగిరింది ఎగిరింది
మా  గాలిపటం
గాలిలో ఎగిరింది
మా గాలిపటం
మబ్బులను తాకింది
మా గాలిపటం
పై పైకి ఎగిరింది
మా గాలిపటం
పందెమే గెలిచింది
మా గాలిపటం



**సుష్మిత**
5వ తరగతి, ఖాన్‌దొడ్డి
ప్రా.పాఠశాల, మం॥ క్రిష్ణ

2. క్యారెట్టులి

కంటికి మంచిది క్యారెట్
ఎర్ర రంగు క్యారెట్టు
తీయ తీయని క్యారెట్టు
రోజు తిందాం క్యారెట్టు
కోడిగుడ్డు కోడిగుడ్డు
తెల్ల తెల్లని కోడిగుడ్డు
ఏ విటమిన్ కోడిగుడ్డు
రోజు తిందాం కోడిగుడ్డు



**శిరీష**
4వ తరగతి, యుపియస్
**శాసనపల్లి, నా. పేట.**

3. ఆడే పాడే పిల్లలులారా

ఆడుతూ పాడుతూ ఉండండి
ఆవు పాలు తాగండి
ఆకుకూరలు తినండి
ఆరోగ్యంగా ఉండండి



**నర్సిహులు**
5వ తరగతి, చాకలిగేరి
**ప్రా.పాఠశాల, మం॥ మక్తల్**

3. చిన్నోడమ్మా చిన్నోడు

చిన్నోడమ్మా చిన్నోడు
చిన్న సైకిల్ కొన్నాడు
కొండమీదికి వెళ్ళాడు
కాళ్లు జారిపడ్డాడు
ఆసుపత్రిలో చేరాడు
అరవై బిళ్ళలు మింగాడు
అరవై తుమ్ములు తుమ్మాడు.. హచ్ హచ్ హచ్



**గాయత్రి**
2వ తరగతి, బసిరెడ్డిపల్లి
**ప్రా.పాఠశాల, మం॥ నా.పేట**

**5. సరదా పాట :-**

పుండికూర పూడికూర యాడుండవ్
శేకరప్ప దొడ్ల నేనుండ
బాయి కట్ట మీద పప్పుంది.
పప్పుకు నాకు జోడుంది.
అయ్యగారెద్దు పెద్దెద్దు
గుమ్మనింకొస్తే గుద్దెదు



రచన :- **మన్నె భవిత,** Mpps వల్లంపల్లి
మండలం ఉట్కూర్, జిల్లా నారాయణపేట.

మీ పాఠశాలలోని విద్యార్థుల రచనలను (కథలు, గేయాలు, కవిత్వాలు) ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పంపించండి. రాబోవు సంచికలలో ప్రచురించడం జరుగుతుంది.

**అభ్యాసం సృజనాత్మకతను ఇస్తుంది. సృజన ఆలోచనా శక్తిని పెంచుతుంది.-అబ్దుల్ కలాం**

## ఉపాధ్యాయ రచనలు

### భరతమాత స్ఫూర్తి

సీ.ధర్మంబు నిలుపగా దశరూపముల జూపి
ధరణి గాచినయట్టి ధర్మ మూర్తి,
ఆరోగ్యమును గావ నవనిలో జనులకు
చరక సుశ్రుతులయి చాటె కీర్తి,
జ్ఞానంబు నొసగ విజ్ఞాన వేదములిచ్చి
వసుధ యంతటి కొప్ప పరగె దీప్తి,
శాతవాహనులాది సమరయోధు లనేక
శత్రులం గెల్చిన శౌర్య గీతి,
తే.గీ ఎల్ల జనములు గొలువగా నుల్లమలరి
కోరు కోర్కెల దీర్చెడి చారు మూర్తి,
కమ్ర కమనీయ సౌభాగ్య కల్పవల్లి,
భరత జనయిత్రి చరితము భవ్య స్ఫూర్తి.



**లింగారం వీరేందర్ గౌడ్**
జి.ప.ఉ.పా. మీర్జాపూర్,
మం॥ కోస్గి

చెడు గుణాలను నీవు మరువు
మంచి నడవడికనే నీవు నడువు
కారాదు మీరు ఎప్పుడు అతనికి బరువు
నిలుపాలి మీరు అతని పరువు
అతని జ్ఞానానికి లేదు ఏనాడు కరువు
చూయించు మనకు నతడు బతుకుతెరువు
కోరిన కోరిక తీర్చు కల్పతరువు
గురుతెరగా వలయునతడే గురువు



**చందెపల్లి స్వామి**
జి.ప.ఉ.పా, మంతన్‌గౌడ్, మక్తల్

## भारत माता की शान है हिंदी



यह है हिन्दुस्थान की हिंदी,
भारत माता की धड़कन है
हिंदी ।
जन जन की हृदय में बसी
है हिंदी,
अमृत वाणी बरसाथी है
हिंदी ।।

वीरों की वीरता में है हिंदी,
अंग्रेज दानव को देश से
भगाने में है हिंदी।
कावियोंके कविता में है
हिंदी, देश की एकता में है
हिंदी,
भारत माता की अभिमान
है हिंदी।।

क्रांतिकारियों की हाथ मे
चिंगार बनी है हिंदी,
नेतावोंके भाषाण में
वोजस्व बनी है हिंदी ।
वीर नारियों को स्वतंत्रता
संग्राम में सात दी है हिंदी ,
देश को आजाद दिलाई यह
अमृत बरसाने वाली हिंदी
।।

आजादी से लेकर आज
तक हम सब के सात है
हिंदी,
सब के सात,सब का
विकास बना है यह हिंदी ।
आज आजादी के
अमृतोत्सव में वाणी बाणी
है हिंदी,
भारत माता की शान बनी
है हिंदी ।।

మీ పాఠశాలలోని ఉపాధ్యాయుల రచనలను (గేయాలు, కవిత్వాలు) ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పంపించండి. రాబోవు సంచికలలో ప్రచురించడం జరుగుతుంది.


## మీకు తెలుసా

### సాహస బాలురు



15 ఏళ్ల రోహన్ రామచంద్ర బహిర్ ధైర్యసాహసాలకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నుంచి గౌరవం లభించింది. నదిలో కొట్టుకుపోతున్న ఓ మహిళను రక్షించేందుకు మహారాష్ట్రకు చెందిన రోహన్ అనే అనే బాలుడు తన ప్రాణాలను పణంగా పెట్టాడు. ఆ మహిళ బట్టలు ఉతకడానికి వెళ్లి జారిపడి కొట్టుకుపోయింది. ఇది చూసిన రోహన్ ప్రాణాలతో చెలగాటమాడాడు. ఆమె ప్రాణాలను కాపాడాడు. ఆ బాలుడు ధైర్య సాహసాలకు 2023 సహస బాలల అవార్డుకు ఎంపిక చేసి ప్రధాని చేతుల మీదుగా అవార్డు అందజేయడం జరిగింది.

### తేనెటీగలకు గణితం తెలుసా ?



అంటే గణితం తెలుసునని ఒప్పుకొని తీరాల్సిందే ! గణితం తెలియకుండానే తేనెతుట్టెలో గల తమగూళ్లను ఒక అనుభవం గల ఇంజనీర్ వలె నిర్మించుకుంటున్నాయనుటలో అతిశయోక్తి లేనే లేదు. ఇది ఒక ఇంజనీరింగ్ అద్భుతమే. అయితే, ఆయుర్వేద వైద్యంలో దాదాపు అన్ని మందులలో కూడా తేనె కలుపుతుంటారు, తేనెటీగలు పువ్వుల నుండి సేకరించిన మకరందం లేదా తియ్యటి పదార్థమే తెనేగా మారుతుంది. తేనెటీగలు సమూహంగా ఒక తుట్టె లో సాధారణంగా యాభై వేలు ఉంటాయి. తేనెటీగలు, గొప్ప నిర్మాణ సామర్థ్యం గల ఇంజనీర్ల వలె తమ గూళ్లను క్రమషడ్భుజి ఆకారంలో ప్రక్క ప్రక్కనే కొన్ని వేలు నిర్మించుకుంటాయి. తేనెటీగలు వాటి నోటి నుంచి స్రవించే మైనం వంటి పదార్థంతో తేనె తొట్టెను నిర్మించుకుంటాయి. తక్కువ వస్తువుల్ని ఉపయోగించి, ఎక్కువ స్థలం వచ్చేలా గదులను త్రిభుజ, చతురస్ర ఆకారాల కన్న క్రమషడ్భుజి ఆకారమే ఉత్తమమని థామస్ హేల్స్ నిరూపించాడు. ఈ షడ్భుజుల వల్ల తక్కువ మైనంతో గట్టిగా ఉండే బరువు లేని తుట్టెను నిర్మించుకుంటాయి. గణిత శాస్త్రవేత్తలు తేనెతుట్టెను అనుకరిస్తూ తక్కువ బరువుతో బలంగా ఉండే విమానాలను తయారుచేయడం వల్ల ఇంధనం కూడా. ఆదా అవుతుంది. ఇంతటి పరిజ్ఞానంతో మధుర సౌధాలను నిర్మించుకుంటున్న తేనెటీగలకు గణితం తెలియక పోయినా గణితం తెలుసనే నమ్మాలి గదా!

# సులభంగా బోధనకై ఉపకరణాలు




TLM పేరు : **అంకెల ఆధారంగా సరళ పదాలు**

**బోధన అంశం :** "అంకెల ఆధారంగా పదాలు తయారుచేయుట"
తెలుగు (సరళ,గుణింత, దిత్వ,సంయుక్త)

**బోధనలో వినియోగం :**

- అక్షరాలు గల ఫ్లాష్ కార్డు లను( వర్ణమాల / గుణింత/ ద్విత్వ) మొదటి అడ్డ వరుసలో ఉన్న ఖాళీ అగ్గిపెట్టెలలో తారుమారు ఉండే విధంగా అమర్చాలి.
- రెండవ అడ్డ వరుసలో అంకెలు ఉన్నటువంటి ఫ్లాష్ కార్డులను మనకు కావలసిన పదం వచ్చే విధంగా వాటిని వరుసలో ఉ ంచాలి.
- ఆ అంకెల ఆధారంగా విద్యార్థులు పై వరుసలో ఉన్న అక్షరాలను జవాబు వరసలో ఉంచి పదం తయారుచేసి చదువుతాడు.
- ఈ విధంగా గుణింత/ ద్విత్వ/ అక్షరాలతో పదాలు మరియు పదాలతో వాక్య క్రమాన్ని కూడా విద్యార్థులచే చేయించవచ్చు చదివించవచ్చు,రాయించవచ్చు.

**ఉపయోగం :**

ఈ ఉపకరణం తెలుగులో ప్రాథమిక తరగతుల విద్యార్థులకు వారి కనీస స్థాయిలను పెంపొందించుటకు ఎంతో ఉపయోగపడుతుంది.

- 1,2 తరగతులకు సరళ, గుణింత పదాలు. 3,4,5 తరగతులకు గుణింత, ద్విత్వ పదాలు నేర్పించుటకు ఎంతో దోహదకారి.
- ఈ ఉపకరణం గణితం మరియు ఆంగ్లం ను బోధించుటకు సందర్భాన్ని బట్టి ఉపయోగించవచ్చు.



**పాఠశాల పేరు :** ప్రాథమికోన్నత పాఠశాల, ఉద్మల్ గిద్ద, దామరగిద్ద.

**ఉపాధ్యాయుని పేరు :** యస్. నరేష్, యస్‌జిటి

మీ పాఠశాలలోని ఉపాధ్యాయుల తయారు చేసిన మరియు విజయవంతమైన బోధనోపకరణాల గురించి ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పంపించండి. రాబోవు సంచికలలో ప్రచురించడం జరుగుతుంది.

TLM పేరు : చిలక చదువు

విషయం : తెలుగు, గణితం, English.

ఉద్దేశ్యం : బహుళ తరగతి బోధన




ఉదా:-తెలుగు-సరళ పదాలు నేర్పించాలి అనుకున్నప్పుడు చిలక సహాయంతో వర్ణమాల అక్షరాలను (flash cards) తీసి విద్యార్థులకు ఇచ్చినప్పుడు ఆ అక్షరాలతో సరళపదాలను ఏర్పరచేలా చూడాలి.

English:- వాక్య నిర్మాణం నేర్పించాలనుకున్నప్పుడు prepositions నుంచి ఒక కార్డును, verb నుంచి ఒక కార్డును, Action words నుంచి ఒక కార్డును చిలక సహాయంతో తీసి విద్యార్థులకు ఇచ్చి వాక్య నిర్మాణంచేసేలా ప్రోత్సహించాలి.



కె. భారతి, ప్రా.పాఠశాల
కొండాపూర్, మం॥ ధన్వాడ

**గణితం:** ఏవైనా రెండు Number కార్డ్స్ ను చిలక సహాయంతో తీసి చతుర్విద ప్రక్రియలు చేయించాలి.

**ఆశించిన అభ్యసన ఫలితాలు :** బహుళ తరగతి బోధన, బహుళ తరగతి విషయంశాలు ఏకకాలంలో అనేక విదాలుగా బోధనాభ్యసనను జరపడం. తెలుగు విషయ అంశానికి సంబంధించి కింది అంశాలను సులభంగా బోధించవచ్చు.


---

TLM పేరు : ఆరోగ్య సోపాన పటం

విషయం : ఆరోగ్యంపట్ల స్పృహ, తెలుగు, గణితం,


ఉద్దేశ్యం : బహుళ తరగతి బోధన

టీచర్ పేరు : జి. విశాలాక్షి, ప్రా. పాఠశాల, మాగనూర్




**ఆరోగ్య సోపాన పటం :** ఇది ఒక ఇంటర్‌యాక్టివ్ లెర్నింగ్ మెటీరియల్. పరిసరాల విజ్ఞానంలో జంక్ ఫుడ్ మరియు హెల్దిఫుడ్ అనే అంశం ఆధారంగా ఆట పద్ధతిలో రూపొందించడం జరిగింది. విద్యార్థి ఆరోగ్యకరమైన ఫుడ్ ఉన్న దగ్గరికి వెళ్ళినప్పుడు నిచ్చెన రూపంలో ముందుకెళ్తాడు అనారోగ్యకరమైన ఫుడ్ అనగా జంక్ ఫుడ్ దగ్గరికి వెళ్ళినప్పుడు పాము రూపంలోమింగబడి మళ్ళీ వెనక్కి వస్తాడు. ఈ ఆట ఆడడం ద్వారా హెల్దీ ఫుడ్ పట్ల సానుకూల దృక్పథం జంక్ ఫుడ్ పట్ల వ్యతిరేక దృక్పథం ఏర్పడుతుంది. అలాగే గణితంలో ఒకటి నుంచి 56 వరకు అంకె భావన తెలుగులో 56 అక్షరాల పట్ల పరిచయం కూడా ఏర్పడుతుంది.

## "భారతరత్న" కర్పూరి ఠాకూర్



బీహార్ మాజీ ముఖ్యమంత్రి, **"జన నాయక్"** కర్పూరి ఠాకూర్ కు అతని శత జయంతి వేళ భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం **"భారతరత్న"** లభించింది.

మండల్ కమిషన్ కు ముందే ఓబిసిలకు దేశంలోనే మొట్టమొదటిసారిగా రిజర్వేషన్లను కల్పించిన కర్పూరి ఠాకూర్ ను బీహార్ అంబేద్కర్ గా పిలుస్తారు. భారత స్వాతంత్ర పోరాటంలో 26 నెలల జైలు జీవితం గడిపిన వీరు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకైనా పాత్ర పోషించారు.

దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1952 ఎన్నికలలో మొదటిసారి ఎన్నికైన వీరు చివరి వరకు ఓటమి అనేది లేకుండా ఉన్నారు.

ఆదాయం లేని భూములకు పన్ను రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేధం విధించిన తొలి ముఖ్యమంత్రి ఠాకూర్ గారు.

రెండుసార్లు ముఖ్యమంత్రి, ఒకసారి ఉపముఖ్యమంత్రి పని చేసినను సొంత ఇల్లు, సెంటు భూమి లేకపోవడం కర్పూరి ఠాకూర్ నిజాయితీ విలువలకు నిదర్శనం.

## "పద్మశ్రీ" దాసరి కొండప్ప



భారతదేశ నాలుగో అత్యున్నత పురస్కారం **"పద్మశ్రీ"** మన జిల్లా వాస్తవ్యులు, దామరగిద్ద వాసి బుర్ర వీణ వాయిద్య కళాకారుడు శ్రీ దాసరి కొండప్ప గారికి లభించింది. అంతరించిపోతున్న ఆ కళ అతడే చివరి వారసుడు.

మహాభారతం,రామాయణం, హరిశ్చంద్రుడు, ఆత్మ తత్వం, జ్ఞాన తత్వం అనే అంశాలపై వీరు బుర్రవీణపై వాయిస్తూ గేయాలు పాడుతారు. వీరు తమ బుర్ర వీణను స్వయంగా తయారు చేసుకొని పాడడం విశేషం. చదువుకోకపోయినా వేలాది గేయాలను అడిగిన వెంటనే బుర్రవీణపై పాడడం వీరికే సాధ్యమైన నైపుణ్యం. బలగం సినిమాలో వీరు పాడిన "అయ్యో శివుడా ఏమాయే" అనే పాట చాలా పాపులర్ అయ్యింది.

నారాయణపేట జిల్లా నుంచి "పద్మశ్రీ "పురస్కారం అందుకున్న తొలి వ్యక్తిగా నిలిచిన దాసరి కొండప్ప ను జిల్లా కలెక్టర్ గారు మరియు ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు సత్కరించి తమ అభిమానాన్ని చాటారు.

## 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా

### పరీక్షలకు సిద్ధం అయ్యే పద్ధతి

**పరీక్షలు రాయడం ఎంత ముఖ్యమో పరీక్షలకు సన్నద్ధం కావటం అంతే ముఖ్యం**

- చదివే ముందు గుర్తుంచుకోవల్సిన పది విషయాలు
- ఏదో ఉత్తీర్ణుడై గట్టెక్కుతానని అనుకోకుండా, అందరికన్నా ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని పట్టుదలతో చదవాలి.
- ఒక ప్రణాళిక ప్రకారం చదవాలి ముఖ్యమైన విషయాలను రాస్తూ సరైన పద్ధతిలో చదవాలి.
- పరీక్షల గురించి ఆందోళన చెందరాదు. అదృష్టం లేదా అద్భుతాలపై ఆధారపడకుండా నిజంగా శ్రమించి చదవాలి.
- ఆందోళన, భయం ఉండరాదు ఆందోళన మనకున్న శక్తిని హరిస్తుంది. ఆలోచనలను స్తంభింప చేసి, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుంది, భయం కూడా ఒక రకంగా ఇలాంటి పరిస్థితులనే కల్పిస్తుంది.
- మీ విజయాన్ని ఊహించుకుంటూ దానికి తగిన కృషిని చేయండి.
- పరీక్షలంటే భయం పోగొట్టి ఏకైక మార్గం అవసరమైన వాటిని అన్నింటిని పూర్తిగా చదువుకొని ఉండటమే.
- ముందుగా మీరు చదవాల్సిన సబ్జెక్ట్స్ , పరీక్షలకు ఉన్న సమయం, దేనికి ఎంత సమయం కేటాయించాలి, అదేవిధంగా మార్కుల విభజన ఏ విధంగా ఉంది,వంటి అన్ని విషయాలపై ఒక క్రమబద్ధమైన ప్రణాళికను తయారు చేసుకోవాలి.
- చదవటం పూర్తయిన తర్వాత చివరిసారిగా సమీక్షించుకోవడానికి ఒక సమయం కచ్చితంగా ఉంచుకోవాలి.
- పరీక్షలు మొదలవడానికి ఒక వారం రోజుల ముందే పాఠ్యాంశాలన్నింటి ఒకసారి చదవడం పూర్తి చేయాలి .
- మీ ఆలోచన సరళిని ఏ విధంగా ఉంటుందో మీరు అదే విధంగా ఉంటారు. నేనేప్పటికీ ఇది చేయలేను అని అనుకుంటే మీరు అపజయం దిశగా వెళుతున్నారు అని అర్థం చేసుకోవాలి.
- నేను తప్పకుండా విజయం సాధిస్తాను అనుకుంటే విజయం తథ్యం. ఇది పరీక్షల విషయం కూడా వర్తిస్తుంది.
- పరీక్షల్లో తప్పక విజయం సాధిస్తామని విశ్వాసం కలిగి ఉండాలి. పరీక్షలు రాసే విద్యార్థి ఎప్పుడూ సంకోచించరాదు. ఇది భయానికి, జ్ఞాపకశక్తిగా కోల్పోవడానికి దారితీస్తుంది .
- ప్రతిరోజు క్రమబద్ధంగా చదువుకుంటే నమ్మకం అదే ఏర్పడుతుంది.

సేకరణ : **వీరుమల్లేష్,** టీచర్
ప్రాథమికోన్నత పాఠశాల, నాచారం, కోస్గి

## 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా

### సాధనలోనే విజయాలు సాధ్యం (భౌతిక రసాయన శాస్త్రం)

- పదవ తరగతి విద్యార్థులకు ముందుగా పరీక్షలను భయాన్ని పోగొట్టాలి.
- విద్యార్థులకు ప్రశ్నలనుఅర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందించాలి.
- విద్యార్థులకు తప్పక మెడిటేషన్ చేయించాలి . దీనివల్ల విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుంది చదువు పట్ల ఆసక్తి కనబరుస్తారు.
- ప్రతి గంటసాధనకు మధ్య గ్యాప్ ఇవ్వడం .నీరు లేదా జ్యూస్ తీసుకోవడం చేయాలి.
- ఒకటవ ప్రశ్న నుండి తొమ్మిదవ ప్రశ్న వరకు ఏ ఏ సామర్థ్యాల పై ప్రశ్నలు వస్తాయో విద్యార్థులకు పూర్తి అవగాహన కలిగించాలి.
- ప్రతిరోజు విద్యార్థులను చదివించాలి. మరియు ఎవల్యూషన్ చేసి కరెక్షన్ చేయాలి.
- పాస్ అనేది సింపుల్ ప్రాక్టీస్తో సాధ్యం అని తెలియజేయాలి.
- విద్యార్థులకు పటాలు ప్రయోగాలు పరికరాలు రసాయనల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగేటట్లు సాధన చేయించాలి. దాన్ని అలవాటుగా మార్చాలి.
- ముఖ్యంగా సైన్స్ టీచర్స్ ప్రశ్నలకు జవాబులు రాసే విధానాన్ని ,మూల్యాంకన విధానాన్ని విద్యార్థులకు తెలియపరచాలి.
- టీచర్ సపోర్టెడ్ గ్రూపు విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో మొదటి 5 యూనిట్లలో ప్రత్యేక ప్రశ్నావళిని తయారు చేసి సాధన చేయించాలి.
- టేబుల్ ఇన్ఫర్మేషన్ ఇచ్చి సమాధానాలు వ్రాయటలో విశ్లేషణ చేయు విధానాన్ని సులభంగా ఎలా సాధించాలో నేర్పాలి.
- వెనుకబడిన విద్యార్థులకు రోజుకు 10 బహుళైచిక ప్రశ్నలను సాధన చేయించాలి.
- పది జీపీ సాధించే విద్యార్థుల విషయంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులను సమన్వయపరిచి విద్యార్థికి సపోర్టివ్ గా వ్యవహరించాలి.
- టాప్ స్టూడెంట్స్ ను ప్రతి ప్రశ్నకు ఎదుర్కొని సూదించి సాధించే విధంగా ప్రేరణ చేయాలి.
- టాప్ స్టూడెంట్సు ప్రతిరోజు పరీక్షలు నిర్వహించి ప్రతి సందేహాన్ని నివృతి చేయాలి.
- ప్రతిభావంతులైన విద్యార్థులకు విషయాలు తెలుసుకోవడంలో ఆసక్తి తగ్గకుండా ఉపాధ్యాయులు సహకారాన్ని అందించాలి అభినందించాలి.
- చివరగా విద్యార్థులు తమ సామర్థ్యాలు తెలుసుకొని సరైన రీతిలో సాధన చేయాలి. చివరి వరకు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా విజయం వైపు అడుగులు వేయాలని ఆశిస్తూ ......

సేకరణ : **టి. రవీందర్ రెడ్డి,** టీచర్
**జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, కోస్గి**

# విద్యార్థుల సృజనాత్మక కళారూపాలు


మీ పాఠశాలలో విద్యార్థులు వేసిన చిత్రాలు, తయారు చేసిన సృజనాత్మక కృత్యాలకు సంబంధించిన ఫోటోలను ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పంపించండి. రాబోవు సంచికలలో ప్రచురించడం జరుగుతుంది.



మధు కళ్యాణ్, 5వ, ప్రా. పా. పరిమళాపురం



ఫారుక్, 4వ, కిష్టాపూర్



సాంబశివ, 5వ, యంపియుపియస్, నాచారం




శ్రీచంద్రిక, 5వ, ప్రా. పా. శివాజినగర్



కవిత, 5వ, ప్రా. పా. ఉందేకోడ్



అనిల్ కుమార్, ఉ.పా. బిజ్వార్, ఉట్కూర్



దివ్యశ్రీ, 5వ, ప్రా. పా. దామరగిద్ద తాండ




సాయి కృష్ణ, 5వ, బిసి కాలని, మద్దూర్



శివ, 4వ, ప్రా. పా. సంతబజార్



కె. అతులిత్ తేజ్, 5వ, ప్రా.ఉ. పా., సంగంబండ, మక్తల్ మం॥



ప్రా. పా. కర్ని, మక్తల్ మండల్




ప్రా. పాఠశాల, కోస్గి, ఉర్దు మీడియం




గాయత్రి, 4వ, జి. ప్రా. పా. దామరగిద్ద




విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి వాకాటి కరుణ గారు,
శ్రీ కోయ శ్రీహర్ష గారు, జిల్లా కలెక్టర్ నారాయణపేట, శ్రీ రవి నాయక్ గారు జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్,
శ్రీమయాంక్ మిట్టల్ గారు అదనపు కలెక్టర్ మహబూబ్‌నగర్, శ్రీ రమేష్ గారు ఎయస్‌పిడి సమగ్ర శిక్ష,
శ్రీ సువర్ణ వినాయక్ గారు, శ్రీ రవీందర్ గారు డిఇఓ నారాయణపేట,
శ్రీ కె. విద్యా సాగర్ గారు ఎయంఓ నారాయణపేట మరియు జిల్లా రిసోర్స్ పర్సన్స్ బృందం

# కృతజ్ఞతలు

నిలువురాళ్లు - విద్యామాస పత్రిక
రూపొందుటలో ఆర్థిక సహకారం
అందించిన విద్యాభిమాని, విద్యార్థుల ప్రగతికి
తోడ్పాటును అందించడంలో ముందుండే వ్యక్తి

**శ్రీ యం. రఘువర్ధన్ రెడ్డి**

సర్పంచ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు,
గ్రా॥, చంద్రవంచ,
మం॥ కోస్గి, నారాయణపేట జిల్లా గారికి
హృదయపూర్వక కృతజ్ఞతలు



**శ్రీ యం. రఘువర్ధన్ రెడ్డి**
సర్పంచ్, గ్రా॥ చంద్రవంచ
మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కోస్గి